పత్రికాప్రకటన కాకినాడ, అక్టోబర్ 5, 2018.

## జిల్లాలో పర్యటించే అమెరికన్ల భద్రతకు చర్యలు

## కలక్టర్‌తో సమావేశ మైన యు.యస్ సిటిజన్ సర్వీసెస్ చీఫ్ మారిషా ఫెర్గుసన్

జిల్లాలో వివిధ పనులపై పర్యటిస్తున్న అమెరికన్ల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు. శుక్రవారం నాడు హైదరాబాదులోని యు.యస్. కౌన్సిలెట్‌కు చెందిన సిటీజన్ సర్వీసెస్ చీఫ్ మారిషా ఫెర్గుసన్ కాకినాడ కలక్టరేట్‌లో, జిల్లాకు వస్తున్న మరియు ఇప్పటికే జిల్లాలో ఉన్న అమెరికన్లకు భద్రత కల్పించడంపై కలక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ అండ్ నేచరల్ గ్యాస్‌కు సంబంధించిన పలు సంస్థలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని అదే విధంగా పలు విదేశీ సంస్థల ప్రతినిధులు కూడా జిల్లాలో పర్యటనలు జరుపుతున్నారన్నారు. రాజమహేంద్రవరం సమీపంలోని మధురపూడి ఎయిర్‌పోర్టు ద్వారా వీరు రవాణా కొనసాగిస్తున్నారని, జిల్లాలో పర్యటించే విదేశీయుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భందగా యు.ఎస్. సిటిజన్ సర్వీసెస్ ఛీఫ్ మరీషా ఫెర్గుసన్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా అనేక రంగాలలో ప్రాధాన్యతను సంతరించుకుందని వివిధ పనులపై జిల్లాలో పర్యటించే అమెరికన్‌లకు భద్రత కల్పించడంతో పాటు మెరుగైన సేవలు అందించాలని ఆమె కలక్టర్‌ను కోరారు.

ఈ సమావేశంలో హైదరాబాద్ యు.ఎస్. కౌన్సిలేట్ జనరల్ సిటిజన్ సర్వీసెస్ అధికారిణి షీరీన్, కొండపల్లి, జేసి-2 సిహెచ్. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.